# ఆదర్శప్రాయుడు బాబూజగజ్జీవన్‌రామ్

## - ఘనంగా బాబూజగజ్జీవన్‌రామ్ 118వ జయంతోత్సవాలు



బాబూజగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

పామిడి, ఏప్రిల్ 05 ప్రభాతవార్త

భారతదేశానికి ఉపప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించిన ఆదర్శప్రాయుడు బాబూజగజ్జీ వన్‌రామ్ అంటూ విఆర్‌ఓలు బాగ్యమ్మ, పరంజ్యోతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సి.సుంకన్న, కుమారస్వామి, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు మునగల రంగనాయకులు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ఉపప్రధానమంత్రి బాబూజగజ్జీవన్ రామ్ 118వ జయంతోత్స వాలను పురస్కరించుకుని శనివారం వై.జంక్షన్‌లోని ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో తనదైన శైలిలో ముందుకెళ్ళిన ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ దేశ సేవలో నిమగ్నమై అందించిన సేవలు మనందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. ప్రతిఒక్కరూ బాబూజగజ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగునంగా ముందుకు సాగాల్సి న అవసరం ఎంతైనావుందన్నారు. బిజేపి అద్యక్షులు అంజినాయక్, దళిత నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ బాబూజగజ్జీవన్‌రామ్ ప్రజాసంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు అని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, భారత ఉపప్రధానమంత్రి బాబూజగజ్జీవన్‌రామ్ పేర్లతో సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ప్రభుత్వ కార్యాలయాలకు వారి పేర్లను పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లేష్, వడ్డెర్ల సంఘం నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్య పై అవగాహన సదస్సు



మాట్లాడు తున్న అధ్యాపకు రాలు భారతి

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని కొర్రపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం బాలికల విద్య పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మడకశిర ప్రభుత్వ పాలిటెక్నిక్ మెకానికల్ సీనియర్ అధ్యాపకురాలు కే భారతి తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ ఈ ఈ ఈ అధ్యాపకులు వంటి కొండ చంద్రమోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుంటే అన్ని రంగాల్లో రాణించగలరని రాణించగలరన్నారు గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు గ్రా.మీణ ప్రాంతాల నుండి వచ్చినప్పటికీం చదువులో బాగా రాణించగలరు బాలికల విద్యలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడానికి సమాచారంతో కూడిన జీవిత నిర్ణయాలు తీసుకొనేలా వారికి సాధికారతను అందిస్తున్నామన్నారు బాలికల విద్య కొరకు ప్రభుత్వం కల్పించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ గా ఆలూరు సాంబశివారెడ్డి బాధ్యతలు



బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి ఎన్ఆర్ఐ వింగ్ విభాగ కోఆర్డినేటర్ గా ఆలూరు సాంబశి వారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు ఆయనకు బుక్కరాయసముద్రం వైసిపి నాయకులు పలువురు శాలవాలతో పూలమాల పూలమాలతో, సత్కరించారు. ఆలూరు సాంబశివారెడ్డి మరెన్నో పదవులు చేపట్టాలని వైసిపి నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి, వైసీపీ నాయకులు పూల నారాయణస్వామి, అన్నేరు ఆది, ముత్యాల రంగ, పూలరంగ,పూల రవి, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో ఘనంగా బాబుజగ్జీవన్‌రాం జయంతి ఆచరణ



బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా



పాల్గొన్న ప్రజలు

బళ్లారి, ఏప్రిల్05, ప్రభాతవార్త; భారత మాజీ ఉప ప్రధాని, విప్లవక్రాంతికారుడు డా.బాబుజగ్జీవన్‌రాం 118వ జయంతి ఆచరణ నగరంలోని దొడ్డనగౌడ రంగమందిరంలో శనివారం జరిగింది. డా.బాబుజగ్జీవన్‌రాం చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి పూజ చేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రాం నిరుపేదల పాలిట ఆశాకిరణంగా, బడుగు, బలహీనవర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన మహావ్యక్తి అని, ఆయన పోరాటం, నిర్ణయాలతో అట్టడుగున ఉన్న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని, ఆయన తత్వ ఆదర్శాలు, చింతనలు అందరికీ ఆదర్శనీయమైనవని, ఆయన వ్యక్తిత్వం, జీవనచరిత్రను యువతరానికి పరిచయం చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడిన మేయర్ ముల్లంగి నందీష్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న బాబుజగ్జీవన్‌రాం జయంతి మనమంతా ఆచరిస్తున్నాం, తొక్కిళ్లకు గురైన దళిత ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి వారిని బాహ్య ప్రపంచంలోకి తలెత్తి జీవించేలా చేసిన మహానుభావుడిగా చరిత్రలో నిలిచారని చెప్పారు. దళితవర్గాల హక్కులకై పోరాడిన ధీమంతశాలి అని తెలిపిన ఆయన, బాబుజగ్జీవన్‌రాం సిద్ధాంతాలు నేటికీ కొనసాగుతుండడం బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉద్ధరణ జరుగుతుండడం మనమంతా చూస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ మహమ్మద్‌హారీస్‌సుమైర్, సంగనకల్ సాహితీవేత్త శ్రీనివాసమూర్తి బాబుజగ్జీవన్‌రాం జీవనం గురించి, ఆయన జరిపిన పోరాటాల గురించి వివరించారు. అనంతరం డిగ్రీస్థాయి విద్యార్థులకు ఏర్పరిచిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆరుగురు లబ్ధిదారులకు ఆధునిక చర్మకారుల చెప్పుల తయారీ బంకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా గ్యారంటీ యోజనల అమలు ప్రాధికారం జిల్లాధ్యక్షుడు చిదానందప్ప, కర్ణాటక రాష్ట్ర డా.బాబుజగ్జీవన్‌రాం జనజాగృతివేదిక రాష్ట్రాధ్యక్షుడు టి.పంపాపతి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జున, కన్నడ-సంస్కృతికశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయ్‌కుమార్, సా ్థనిక సంస్థల ప్రజాప్రతినిధులు, సంఘసంస్థల పదాధికారులు, నాయకులు, దళిత సంఘాల నేతలు, సార్వజనికులు పాల్గొన్నారు. దీనికి ముందు స్థా ్థనిక మున్సిపల్ జూనియర్ కాలేజీ మైదానం నుంచి బాబుజగ్జీవన్‌రాం చిత్రపటం ఊరేగింపు కార్యక్రమం జరుగగా, వివిధ జానపద కళాబృందాలు మేళతాళాలతో, డోలు వాయిద్యాలతో చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో నగరంలోని ప్రముఖ రోడ్లపై ఊరేగింపు చేశారు. ఇదే సందర్భంలో వివిధ ప్రభుత్వశాఖల పనితీరు చాటిచెప్పే శకటాలు ఊరేగింపులో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

# ఎమ్మెల్యే హామీతో వాయిదా పడ్డ రాస్తారోకో

## - 544డి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



ఎమ్మెల్యే జె.సికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

544డి నిర్వాసితులు తమకు న్యాయం చేయాలంటూ ఈ నెల 7వతేదీన తలపెట్టిన రాస్తారోకో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి హామీతో వాయిదా పడింది. ఎమ్మెల్యే స్పందిస్తూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులతో చర్చిస్తామని తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో సోమవారం తలపెట్టిన రాస్తారోకో వాయిదా వేస్తున్నట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానికనజె.సి నివాసంలో ఎమ్మెల్యేను కలిసి నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయాన్ని రైతు సంఘం నాయకులు వివరించారు. దీంతో ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రోడ్డు విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోయే రైతులకు రైతు కూలీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రాజారాంరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, యర్రగుంటపల్లి యుగంధర్, నాగేంద్ర, బుగ్గ, ఆయా గ్రామాల నిర్వాసితులు, రైతులు పాల్గొన్నారు.

# సిఐ, ఎస్సైపై తప్పుడు ఆరోపణలు తగవు

## - ముదిగుబ్బ ఎంపీపి ఆదినారాయణయాదవ్‌పై చర్యలు తీసుకోవాలి - గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసనాయక్

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : శాంత్రి భద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న నల్లమాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేంద్రరెడ్డి, ఓడిసి సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరెడ్డిలపై ముదిగుబ్బ ఎంపీపి ఆదినారాయణ యాదవ్ చేసిన తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ప్రతి పౌరునికి శాంతియుతంగా నిరసన తెలియచేసే హక్కు ఉంటందన్నారు. అయితే ముదిగుబ్బ ఎంపీపి ఆదినారాయణ యాదవ్ తన అనుచంలతో కలెక్టర్ కార్యాలయంలోకి చొరబడేందుకు ప్రయత్నిం చారన్నారు. దీన్ని అడ్డుకున్న సిఐ, ఎస్సైలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎస్సీలతో ఫిర్యాదులు చేయించడం సమంజసం కాదన్నారు. వీరి వెనుక ఉన్న ఎంపీపి ఆదినారాయణ యాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నిజాయితీగా పనిచేస్తున్న పోలీసు అధికారులపై చేసిన తప్పుడు ఫిర్యాదును భేషరుతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, బిజేపి మండల పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహంవద్ద జగ్జీవన్‌రావు చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... దళిత జాతిలో పుట్టి దేశ అత్యున్నత స్థానానికి చేరుకున్న మహోన్నతవ్యక్తి జగ్జీవన్‌రావు అన్నారు. జగ్జీవన్‌రావు స్ఫూర్తితో దళిత యువత ముందుకు వెళ్లాలని వారు అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, రమణప్ప, భావన్న, యర్రదొడ్డప్ప, శ్రీనివాసులు, కత్తి ఆనంద్, కిష్టప్ప, లక్ష్మీపతి బిజేపి మండల కన్వీనర్ వీరాంజినేయులు, నాయకులు కిష్టప్ప, ఆశ్వర్థప్ప, మేకల వెంకటరమణ, సున్నంపల్లి రంగారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. భారత ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అదే విధంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనంతా చారి, ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీడిఓ రాబర్ట్‌విల్సన్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వేమనలయంలో కుంభాభిషేకం

గాండ్లపెంట ప్రభాతవార్త

ప్రజాకవి వేమన బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం కుంభ అభిషేకం కార్యక్రమం మొదలవుతుంది ఆదివారం నాడు వేమన ఉత్సవాలు సందర్భంగా మొదటి రోజు కుంభాభిషేకంతో మొదలవుతుందని ఆలయ అర్చకులు తుంగ నంద వేమారెడ్డి పేర్కొన్నారు

# వారపు సంత వేలం ప్రకటన

నల్లచెరువు ఏప్రిల్ 5 ప్రభాత వా ర్తనల్లచెరువు మండల లోని గ్రామపంచాయతీ నందు కదిరి డివిజనల్ పంచాయతీ అధికారుల ఉత్తర్వుల మేరకు నల్లచెరువు గ్రామం నందు వారపు సంత వేలం వేయబడునని గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ పత్రిక ప్రకటన తెలిపారు. 10.04.2025. తేదీ ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం సచివాలయం (1 )నందు వేలం నిర్వహించబడును. నని ఆసక్తి గలవారు రూ.5000/ లు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. డిపాజిట్ రూ.5000/లు ,07.04.2025 తేదీ నుండి గ్రామ సచివాలయ ము (1) నందు స్వీకరించబడును.. తెలిపారు.

# వెంకటేష్ హత్య కేసులో 9 మంది నిందితుల పట్టివేత - 24 గంటల్లో హత్య కేసును చేధించిన బ్రూస్పేట పోలీసులు..

## జిల్లా ఎస్పీ డా.శోభారాణి ప్రశంస

బళ్లారి, ఏప్రిల్05, ప్రభాతవార్త; నగరంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన వెంకటేష్ అనే వ్యక్తి హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుల్ని గాలించి అరెస్టు చేయడంలో బ్రూస్పేట పోలీస్‌స్టేషన్ పోలీసులు సఫలీకృతులయ్యారు. 24 గంటల్లోగా నిందితుల్ని అరెస్టు చేసిన పోలీసుల కార్యసాధనను జిల్లా ఎస్పీ డా.శోభారాణి ప్రశంసించారు. వివరాల్లోకి వెళితే.... శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో నగరంలోని కణేకల్ రోడ్డు అల్లా గేటు వద్ద కె.టి.ప్రజ్వల్ కాటన్ ఇండస్ట్రీ గేటు వద్ద హత్యకు గురైన వెంకటేష్ మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు హత్య కేసుగా నమోదు చేసుకుని మృతదేహాన్ని స్వాధీన పరుచుకున్నారు. నగరంలో కలకలంరేపిన ఈ హత్యాఘటనతో నిందితుల్ని గుర్తించి అరెస్టు చేయడంలో ఎట్టకేలకు పోలీసులు సఫలీకృతులయ్యారు. వెంకటేష్ హత్య కేసులో ఫిర్యాదు చేసిన వెంకటేష్ భార్య నీలవేణి కేసులో ఏ1 నిందితురాలిగా పోలీసులు గుర్తించారు. తక్షణమే ఆమెను అదుపులోకి తీసుకుని మిగిలిన నిందితులు ఆనంద్, మహమ్మద్‌గౌస్, శివశంకర్, మహమ్మద్‌సాహిద్, షాషావలి, మహమ్మద్‌షరీఫ్, మహమ్మద్‌ఆసీఫ్, మహమ్మద్‌సోహేల్‌తో పాటు ఇద్దరు మైనర్ బాలురుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.శోభారాణి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా నీలవేణిని విచారించిన పోలీసులు వెంకటేష్ హత్యకు కారణం తనను ప్రతిరోజూ మద్యం తాగి బహిరంగంగా అసభ్య పదజాలంతో తిట్టేవాడని, ఇతరులతో అక్రమ సంబంధాలు అంటగట్టి మానసికంగా తనను వేధించేవాడని, భరించలేక తాను పరిచయం ఉన్న పైన పేర్కొన్న యువకులతో ఈ దాడికి పాల్పడినట్లు, అయితే నిందితుల చేతిలో తీవ్రంగా గాయపడి వెంకటేష్ మృతిచెందినట్లు బ్రూస్పేట సీఐ మహంతేష్ తెలిపారు. దీనిని హత్య కేసుగా నమోదు చేసి నిందితుల్ని రిమాండ్‌కు తరలించినట్లు, నిందితులు ఉపయోగించిన రెండు మోటార్ బైక్‌లు, ఒకటి డియో స్కూటర్, ఐదు మొబైల్ ఫోన్‌లు, రెండు మచ్చు కత్తులు, మూడు కర్రలు స్వాధీన పరుచుకున్నట్లు, కేసు దర్యాప్తులో ఉన్నట్లు తెలిపారు.

# అకాలవర్షాల వల్ల నష్టపోయిన రబీ రైతులను ఆదుకోండి



దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

పుట్లూరు. ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అకాలవర్షాల వల్ల నష్టపోయిన రబీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు మండలంలోని అరకటివేముల, ఏ.కొండాపురం, కడవకల్లు, ఓబుళాపురం గ్రామాల్లో పర్యటించారు. అరకటివేముల గ్రామానికి చెందిన కౌలు రైతు మీసాల నాగేంద్ర కౌలుకు చేస్తున్న భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేశాడు, అకాల వర్షానికి ఈదురుగాలులకు మొక్కజొన్న పంట దెబ్బతినింది. గతంలో కూడా ఇలాగే పంట నష్టానికి గురైనా ప్రభుత్వం ఆదుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు నాగేంద్రను పరామర్శించి ధైర్యంగా వుండాలని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్పయాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి, కాయగూరలు, మొక్కజొన్న, అరటి, మామిడితో పాటు పండ్ల తోటలు అకాల వర్షానికి దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తక్షణమే స్పందించి నష్టపోయిన పంటపొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి నివేదికలు తయారు చేసి ఉన్నతాదికారులకు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నష్టపోయిన వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం, పండ్లతోటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బి.చిన్నకృష్ణుడుయాదవ్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌యాదవ్, మండల కమిటీ సభ్యులు బి.ఓబుళరెడ్డి, రైతులు మీసాల నాగేంద్ర, గుర్రయ్య, తిరుపతయ్య, నారాయణస్వామి, బాలనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్‌పి అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాథ్ మాదిగ హాజరై బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గారు భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఎన్నో మంత్రి పదవులను అలంకరించి పదవులకే వన్నె తెచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. ఈ కార్యక్ర మంమలో చక్రధరి ఇండస్ట్రీల్ అధినేత కంబగిరి రాముడు, బిజెపి నాయకులు ఫైలా నరసింహయ్య, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు గంగరాజు,రిటైర్డ్ ఎస్ఐ కుళ్లాయప్ప, రిటైర్డ్ అధికారి మునయ్య, కొండ శివయ్య, శ్రీరాములు, టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గం కో ఇన్‌చార్జ్ ఎంపి పుల్లయ్య, ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు పి.రాజారత్నం, ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి పట్టణ ప్రధాన కార్యదర్శి టి.శివుడు, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు వై.శంకర్, బిజెపి నియోజకవర్గం నాయకులు రంగనాథ్‌రెడ్డి, బిజెపి నాయకులు ఆంజనేయులు, బుగ్గ కంబగిరిస్వామి, టీచర్ రంగయ్య, ఏపిఒ గంగరాజు, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కంబగిరిస్వామి, మహిళా నాయకురాలు మంజుల, నాయకులు వాసుమా దిగ, సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ, గంగాదేవిపల్లి నారాయణ, పూజారి గంగరాజు, గూడూరు రామకృష్ణ, బిజెపి బుగ్గ శివ, ఎంఆర్‌పిఎస్ నాయకులు బుగ్గ కంబగిరిస్వామి, బిజెపి నాయకులు రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలంటూ ఢిల్లీ యాత్రకు సిద్ధపడ్డ బుల్లెట్ లింగమయ్య



: వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గత కొన్ని సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో వాల్మీకి సంఘం నాయకులు వివిధ కార్యక్రమాలను చేపట్టిన విషయం తెలిసిందే. అయితే తాడిపత్రికి చెందిన వాల్మీకి నాయకుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్న ప్రధాన డిమాండ్‌తో ఢిల్లీ యాత్రకు పూనుకున్నారు. ఢిల్లీ యాత్రకు సంబంధించి శనివారం తాడిపత్రి పట్టణంలోని యల్లనూరురోడ్డు వాల్మీకి సర్కిల్ లో లింగమయ్య పాత్రికేయులతో మాట్లాడుతూ వాల్మీకి యాత్ర పెద్దపప్పూరు నుండి తాడిపత్రి, విజయవాడ, విశాఖపట్నం మీదుగా ఢిల్లీ యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యాత్రకు వాల్మీకి సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని అందరి మద్దతుతో ఢిల్లీ వాల్మీకి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా తాడిపత్రిలోని వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం వాల్మీకు లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని వాల్మీకి విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ అధ్యక్షులు వాల్మీకి చిన్న, వాసాపురం నరేష్, కార్యదర్శి బోడాయిపల్లి ఆది, రమణ. శివ, మహేష్. రవి అగ్రహారం, లోకేష్. సురేంద్ర. సునీల్. ప్రసాద్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.


# నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్

యాడికి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

యాడికి మండలం చందన గ్రామంలో గురువారం కురిసిన అకాల గాలివానకు అరటి పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను శనివారం రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్ ఆధ్వర్యంలో రైతులు, రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరా ముడుయాదవ్ మాట్లాడుతూ చందన గ్రామానికి చెందిన రైతు రంగప్పనాయుడు తన 7 ఎకరాల పొలంలో అరటి పంట సాగు చేయడంతో చేతికి అంది వచ్చిన అరటిపంట గాలివానకు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. దాదాపు 10 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు రైతు రంగప్పనాయుడు వాపోయాడు. అలాగే మరో రైతులు సూర్యనారాయణరెడ్డి, సత్యంరెడ్డితో పాటు మిగిలిన రైతులు కూడా అకాల గాలివానకి అరటిపంట తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు తమ బాధను తెలియచేసుకున్నారు. మండల వ్యాప్తంగా అరటి పంటతో పాటు, రైతులు సాగు చేసుకున్న పంటలు అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు పత్రికా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణయాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, బండారు రాఘవ, పట్టణ కార్యదర్శి చిన్నకుల్లాయిరెడ్డి, చందన సిపిఐ కార్యదర్శి సూరప్ప, వెంకటస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని స్పృశించిన సూర్యకిరణాలు



శివునిపై సూర్య కిరణాలు పడిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరాలి మంగేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం శివునిపై సూర్యభగవానుడు తన కిరణాలు ప్రసరింపచేసి స్వామివారిని దర్శిం చుకున్నారు. విషయం తెలుసుకున్న భక్తులు అధిక సంఖ్యలో ఈ దృశ ్యాన్ని చూసేం దుకు ఆలయా నికి చేరుకున్నారు. ఈ అరుదైన దృశ్యం భక్తులకు కనువిందు చేసింది. స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

యాడికి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

యాడికి మండల వ్యాప్తంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం ప్రజలు, విద్యావేత్తలు, పలు సంఘాల నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ సమాజానికి చేసిన సేవల గురించి వివరించారు. అనంతరం ఆయనను గుర్తు చేసుకుంటూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, సూర్యుడు, యువసేన అధ్యక్షుడు గండికోట లక్ష్మణ్, ఎంఆర్‌పిఎస్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నేడు శ్రీసీతారాముల కళ్యాణం



శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలిం గేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీసీతారాములు ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, మహేష్‌శర్మ, రవిశర్మ, తదితరులు శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. అదేవిధంగా పట్టణంలోని జింకావారివీధిలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద, విజయనగర్‌కాలనీలో రామాలయం, వడ్లపాలెంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం, తదితర రామాలయాల్లో శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమడగూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఆమడగూరు మండల కేంద్రంలోని ఎస్‌సి హాస్టల్ ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవనరామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంరాజు, నరసింహులు, గంగాధర్, ధర్మారెడ్డి, రామకృష్ణ, నాగభూషణ, సోమశేఖర్, నవీన్, రామాంజనేయులు,, రమణ, మురళి, దేవేంద్ర, నాగేంద్ర, కార్తీక్, యశ్వంత్, ప్రవీణ్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13వవార్డులో టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 13వవార్డులో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్డులను వార్డు కౌన్సిలర్ రంగనాథరెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన తెలుగుదేశంపార్టీ సభ్యత్వ, ప్రమాద భీమా కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్డులను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వారు పంపిణీ చేశారు.

# నేడు రాతిదూలం పోటీలు

పుట్లూరు. ఏప్రిల్ 5 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినం, శ్రీఆంజనేయస్వామి తిరుణాల సందర్భంగా మండలంలోని రంగమనాయునిపల్లి గ్రామంలో ఆదివారం రాతిదూలం పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియచేశారు. వేడుకల్లో భాగంగా ఉదయం శ్రీసీతారాముల కళ్యాణం, అనంతరం కళాకారులచే కోలాట ప్రదర్శన, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. మధ్యాహ్నం రాతిదూలం పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 60 వేల రూపాయలు, రెండవ బహుమతి 40 వేలు, మూడవ బహుమతి 25 వేలు, నాల్గవ బహుమతి 15 వేల రూపాయలను అందచేయనున్నారు. రాత్రి 9 గంటలకు నంద్యాల జిల్లా శిరివెల్ల మండలం గుడుముపాడు గ్రామానికి చెందిన కళాకారులచే శ్రీపోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని గ్రామ ప్రజలు కోరారు.

# బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కమలమ్మ

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి దళిత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో తాడిపత్రికి చెందిన మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి రాష్ట్ర మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పాల్గొని నివాళులు అర్పించారు.

## పరిటాలసునీత, పరిటాలశ్రీరామ్ ను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్...!


ధర్మవరం ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్‌ను కలిసిన ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అంబటిఅరుణశ్రీ

ధర్మవరం, ఏప్రిల్ 5(ప్రభాతవార్త)

ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్గా ఎంపికైన అంబటి అరుణశ్రీ శనివారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేపరిటాలసునీత, ధర్మవరం టీడీపీఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్లను కలిశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అరుణశ్రీ, ఆమె భర్త, బీజేపీ జాతీయనాయకులు అంబటిసతీశ్ కుమార్లతో పాటు మార్కెట్యార్డ్ వైస్ చైర్మన్ ముల్లగూరు అయ్యప్పలు పరిటాలసునీత, పరిటాలశ్రీరామ్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతలపల్లిమహేశ్, పణికుమార్, విజయసారథి, పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు గుండాపుల్లయ్య తదితరులుపాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


శ్రీవారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ అష్టమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ముల్లగూరు అయ్యప్ప

బత్తలపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎంపికైన ముల్లగూరి అయ్యప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్ట్ గా ఎంపికైన కమతం వాణి

ధర్మవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా మండలంలోని సంజీవరానికి చెందిన ముల్లగూరు అయ్యప్ప నాయుడు ఎంపిక అవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవులు ప్రకటించిన ధర్మవరం మార్కెట్ యార్డ్ కమిటీలో బత్తలపల్లి మండలానికి తగిన ప్రాధాన్యత దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్, 13మంది మెంబర్లతో కూడిన జాబితాను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం పొత్తులో భాగంగా చైర్మన్ పదవి బిజెపికి దక్కగా, వైస్ చైర్మన్ గా బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ముల్లగూరు అయ్యప్పను, మార్కెట్ యార్డు డైరెక్టర్గా మండలంలోని పోట్లమర్రి గ్రామానికి చెందిన తెలుగు యువత అధ్యక్షులు కమతం మోహన్ భార్య, ఉన్నత విద్య అభ్యసించిన కమతం వాణిని ఎంపిక చేశారు. వీరి ఎంపిక పట్ల టిడిపి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ ఎంపికకు సహకరించిన ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో ప్రకటించనున్న మరిన్ని నామినేటెడ్ పోస్టులలో బత్తలపల్లి మండలానికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని పదవులు ఆశిస్తున్న నేతలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు


అమరాపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త


వేడుకలు దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు అంబేద్కర్ స్మృతి వనంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా ఏఎస్ఐ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ మరియు దళిత నాయకులు జయకుమార్, ఆటో తిప్పయ్య, నారాయణ, కెంచప్ప, చన్నప్ప, నవీన్ ,నాగరాజు,రామచంద్రప్ప ,సురేష్, లింగరాజు, శకునప్ప, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి మన హక్కులను కాపాడారని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో మనమందరం నడిచి సమాజ హితం కోసం పాటుపడుదామన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారు చేసిన పోరాట ఫలితంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.

## టింబక్టు కలెక్టివ్‌సంస్థ ఆధ్వర్యంలో చెలిమి కార్యక్రమం ద్వార పచ్చి రొట్టె విత్తనాలు పంపిణి

రామగిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుండి పర్యావరణం, మహిళలు, రైతులు, వికలాంగులు, పిల్లల, వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేయడం జరుగుతోందని సేంద్రియ వ్యవసాయ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, కల్పవల్లి సొసైటీ సీఈఓ చిరంజీవి పేర్కొన్నారు. పర్యావరణంలో భాగంగా ఉమ్మడి భూముల సంరక్షణ చేపడుతున్నది. అదే విధంగా గ్రామ ఉమ్మడి వనరు నీటి వనరుల మరమ్మత్తులు, రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను మారాలని రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ ద్వారా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని 12 పంచాయతీలలో 16 గ్రామాల్లో రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా నిర్వహించడం జరుగుతోందన్నారు. రామగిరి మండలంలోని రామగిరి, పోలేపల్లి, శేషపల్లి, దుబ్బార్లపల్లి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండ్నలలోని రామగిరి గ్రామంలో పోలేపల్లి, రామగిరి గ్రామంలో సేంద్రియ వ్యవసాయ చేయడానికి ముందుకు వచ్చిన 30 మంది రైతులకి పచ్చి రొట్టె విత్తనాలు పంపిణి చేశారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవి మాట్లాడుతూ.. ఈ పచ్చి రొట్టె విత్తనాలు వేసుకొని భూమిని సారవంతం చేసుకొని చిరు ధాన్యాలపంట పెట్టుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రైతు పొందాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ కోఆర్డినేటర్ సన్నప్పయ్య కల్పవల్లి సొసైటీ సీఈఓ చిరంజీవి, ఉక్కడం రవి, కార్యకర్తలు ముత్యాలయ్య, ఆదినారాయణ, శెట్టిప్లప్ప, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ వెన్నెల, వసుంధర, వెంకటరెడ్డి, రామగిరి జన చైతన్య సమైఖ్య లీడర్లు, సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు

-ఎమ్మెల్సీ, మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి



ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి శనివారం శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకునే శ్రీరామనవమి పండుగను తెలుగుప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆనందాన్ని అందించాలని ప్రార్థిస్తున్నానన్నారు. లోక కళ్యాణార్థం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొంది యావత్తు మానవాళికి ఆదర్శప్రాయుడయ్యారన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

-నేడు జరుగనున్న సీతారాముల కళ్యాణం, రథోత్సవం

ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త



స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి ఆదివారం జరిగే శ్రీరామ నవమి పర్వదినానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీరాముని, ఆంజినేయస్వామివార్ల ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. పట్టణంలోని 11వ వార్డు పాత బళ్లారి రోడ్డులోగల పార్కు అభయాంజినేయ స్వామి ఆలయంలో అర్చకులు ఆకుల రమేష్‌స్వామి, యస్.అనంతయ్య స్వామిల ఆధ్వర్యంలో ఉదయం రామాంజినేయస్వామి, శాంతి హోమాలు, యజ్ఞం, 11 గంటలకు సీతారాముల కళ్యాణ మహోత్సవం, మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగనుంది. ఇందిరానగర్ 2వ రోడ్డులోని వీరాంజినేయస్వామి ఆలయంలో ఉదయం సీతారామ హోమం, మధ్యాన్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం, అన్నదానం, సాయంత్రం దేవేరి, స్వామివారి పల్లకీ సేవ అర్చకులు ఎ.వి.రమణకుమార్ ఆధ్వర్యంలో జరుగనున్నాయి.

## మా భూములపై పాసుపుస్తకాలు సృష్టించి నిట్టనిలువునా ముంచేశాడు

బాదితులు సాకే చంద్రాయుడు, ఆదెప్ప ఆరోపణ.

ధర్మవరం, ఏప్రిల్ 5(ప్రభాతవార్త)


తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటున్న తండ్రికొడుకులు

మాకు బొత్తిగా చదువు సంధ్యలు రావు ఉదయం పనికి వెళ్లితే సాయంత్రం ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకునేవాళ్లం. మా భూముల బాగోగులన్నీ మా దాయాది సాకే మద్దిలేటిని నమ్మిఅతని ద్వారా లోటు పాట్లన్నీ కొనసాగించేవాళ్లం. భూములన్నీ ఉమ్మడిగా ఉండటం వల్ల ఆ భూముల బాగోగులన్నీ ఆయనకే వదిలేశాం. తన యొక్క రాజకీయ పలుకుబడితో ప్రజా ప్రతినిదిగా ఉంటూ అధికారులను అడ్డుపెట్టుకుని మాకు దక్కాల్సిన 9 ఎకరాల భూమిని చడిచప్పుడు కాకుండా పాసుపుస్తకాలు సిద్ధం చేసుకుని ఏకంగా రుణాలు పొందుతున్న విషయం మాకు ఆలస్యంగా తెలిసింది. వారి బాగాన్ని సైతం అమ్మేసుకుని మాకు దక్కాల్సిన భూమిని మాత్రం కాజేసి మమ్మలను వీది పాలు చేయాలని కుట్రలు పన్నుతున్నారంటూ ధర్మవరం మండల మోటుమర్ల గ్రామానికి చెందిన పేద రైతులు సాకే చంద్రాయుడు, ఆదెప్పలు ఆవేదనను వెలిబుచ్చారు. బాదితుల వివరాల మేరకు... మండలంలోని మోటుమర్ల గ్రామంలో సర్వేనెంబరు 261 లెటర్లో 20.15 ఎకరాల్లో మూడింటి బాగంకింద 6.70 ఎకరాలు తమకు రావాల్సి ఉంటుందని, అదే విధంగా మిగిలిన 9.60 ఎకరాలలో మూడింటి బాగంకింద 3.30 ఎకరాలు కాసిగా మాకు రావాల్సి ఉంటుంది. అయితే ఈ భూమిని అం తటిని మాజీ ఎంపీపీ సాకేమద్దిలేటి తమకు తెలియకుండానే పాసుపుస్తకాలు తయారు చేయించుకుని తమను నిండామానం చేశారని వారు కన్నీటిపర్యం తమయ్యారు. వారి బాగానికి వచ్చిన భూములను అమ్మేసుకుని చదువు సంధ్యలేక ఆయనను నమ్ముకుని ఆయన చేతులో మా భూములన్నీ పెడితే ఆ భూములన్నీ నొక్కేయడానికి ప్రయత్నిస్తున్నాడని వారు పేర్కొన్నారు. ఎంత నచ్చ చెప్పి బా భూములను తిరిగి అప్పచెప్పాలని వినయంగా అడిగినా తన రాజకీయ పలుకుబడితో మమ్మలను బెదిరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పోరాడే శక్తిలేక తమకు రావాల్సిన 9 ఎకరాలకు పైగా భూమిలో 65 సెంట్లు అమ్మేయాల్సి వచ్చిందని, అందులోనూ అడ్డుపడుతూ భూమిలోకి ఎవరినిరానివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు బాధిత రైతులు చంద్రాయుడు, ఆదెప్పలు ఆంధ్రజ్యోతితో మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా న్యాయబద్ధంగా మాకు రావాల్సిన భూమిని అప్పచెప్పి తన పెద్దరికాన్ని నిరూపిం చుకోవాలనివారు విన్నవించారు. తాము హక్కుదారులం కాదని, సబజిస్ట్రర్కు లం చం ఇచ్చి హక్కులేకపోయిన రిజిస్ట్రేషన్ చేయించారని అవాస్తవాలు ప్రచారంచేయిం చారన్నారు. మాకు హక్కు ఉందన్నడానికి మా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, ఈ ఆదారాలను సంబంధిత అదికారులకు కూడా అందజేయడం జరిగిందన్నారు. వారికి అభ్యంతరముంటే చట్టపరంగా వెళ్లాలే కానీ అధికారులపై లంచం తీసుకున్నారనిబురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

## మార్కెట్‌యార్డు డైరెక్టర్ల ఎంపికపై హర్షం

అగళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా శిల్పా

మడకశిర మార్కెట్‌యార్డు కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించారు. అందులో అధ్యక్ష, ఉపాధ్యక్షులతోపాటు పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. అగళి మండలం నుంచి మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్లుగా ఎంఆర్ శివరామ్ అగళి, డి.శిల్ప మధూడి గొల్లహట్టి గ్రామాలకు చెందిన వారిని డైరెక్టర్లుగా ఎంపిక చేయడం పట్ల జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మండల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డు కమిటీలో నియమించి మాపై బాధ్యతను పెంచారని ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఈ సందర్భంగా డైరెక్టర్లు తెలిపారు.

## దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు

బత్తలపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


కూడలిలో చలివేంద్రంను ప్రారంభిస్తున్న ఎస్ఐ సోమశేఖర్

వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి దాతలు ముందుకు రావాలని బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని నాలుగు రోడ్ల కూడలిలో దాతల సహకారంతో పోలీసులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తితో కలిసి ఎస్సై సోమశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సోమశేఖర్ మాట్లాడుతూ వేసవికాలంలో గుప్పెడు మంచినీటి కోసం ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోకూడదని ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో చర్చించి ఉచిత మినరల్ వాటర్ అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాదచారులు, ప్రజలు, ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం, సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి నిత్యము జనసంచారంతో కూడలి కిటకిటలాడుతుంటుందని గుప్పెడు మంచినీటి కోసం వారి దాహార్తి తీర్చడానికి మినరల్ వాటర్ అందించడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన మినరల్ వాటర్ యజమానులు పల్లపోతుల శ్రీరాములు, ఖలందర్ బాషా, కృష్ణయ్య, అంజి, కోటి నరేష్, గుజరి వెంకటేష్ తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు ఏఎస్ఐలు సోమ శేఖర్ మూర్తి, తిరుపాలు, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బందితో పాటు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, దండోరా ధర్మవరం డివిజన్ నాయకులు సాకే లక్ష్మన్న, బిజెపి నాయకులు కుమ్మర వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు

మడకశిర ఏప్రిల్ 05 ప్రభాతవార్త:


డాక్టర్ బాబు జగ్జివన్ రావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు

నవభారత నిర్మాణం, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన భారత స్వతంత్ర పోరాటం, హరిత విప్లవంలో ఎనలేని కృషిచేసిన మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జివన్ రావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఘనంగా నివాళులు అర్పించారు. మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాబు జగ్జివన్ రావు జయంతి ని తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవ చేసిన సమతా వాది ఆయన అని, కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా పౌర సరఫరాలు మొదటిసారిగా ప్రారంభించిన గొప్ప నాయకుడని, భారతదేశానికి పాకిస్తాన్ కు యుద్ధం జరిగినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉండి భారతదేశ గౌరవాన్ని భద్రతను కాపాడిన వ్యక్తి ఆయన అని, ఇలాంటి మహనీయ వ్యక్తి అని ఆయనను ఈ సందర్భంగా స్మరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మీడియా కో ఆర్డినేటర్ బెగార్లపల్లి రవి, కౌన్సిలర్లు ఉమాశంకర్, రాజా, శ్రీనివాస్, మేఘన రమేష్, నాగేంద్ర, హనుమంతు, బలరాం, శ్రీనివాసులు, పార్వతమ్మ, వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, తెలుగు యువత తిమ్మరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, జనసేనశివాజీ డీలర్లు నాయకులు పాల్గొన్నారు.

## మహనీయులు ఆశయాలను ఆదర్శంగా తీసుకుందాం

అమరాపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త


నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలోని అంబేద్కర్ స్మృతి వనంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, కెంచప్ప, డీలర్ నాగరాజు, నవీన్ , మాజీ ఎంపీటీసీ లింగరాజు, మాజీ సర్పంచ్ శకునప్ప, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ లుబాబు జగజ్జివన్రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసి మన హక్కులను కాపాడారని అలాంటి మహనీయుల అడుగుజాడల్లో మనమందరం నడిచి సమాజ హితం కోసం పాటుపడుదామన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారు చేసిన పోరాట ఫలితంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. మహనీయుల ఆశల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు

## అణ గారిన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్

గొప్ప వ్యక్తులను నేటితరం యువత స్మరించుకోవాలి

కొత్తచెరువు ఏప్రిల్ 5 ప్రభాతవార్త


డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డీఈవో జీ కృష్ణప్ప ,ఉపాధ్యాయులు

నవ సమాజంలో సమానత్వం అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని డీఈవో జి .కృష్ణప్ప పేర్కొన్నారు కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి మూల్యాంకనం జరుగునున్న ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులతో స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటం నుంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా డిఇఓ జి కృష్ణప్ప మాట్లాడుతూ సంఘసంస్కర్త రాజకీయవేత్త లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు సుదీర్ఘకాలం కేంద్ర మంత్రివర్గంలో వివిధ శాఖల లో పని చేసిన ఆయన దక్షతకు నిదర్శనం అన్నారు వివిధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య దిక్సూచిగా పనిచేస్తుందని తెలియజేశారు ప్రతి ఒక్కరూ చదువుకొని ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెనుగొండ డిప్యూటీ డిఈఓ పద్మప్రియ ఏడి రామకృష్ణ ఏసి లాజర్ డీఈవో కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుత్తిలో చలివేంద్రం ప్రారంభం


గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాజీవ్‌సర్కిల్‌లో శనివారం మోటార్‌గూడ్స్ వెహికల్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైకాపా పట్టణ కన్వీనర్ క్రషర్ మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వరిగడ్డి షాషావలి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా వైకాపా పట్టణ కన్వీనర్ జన్మదిన వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శనివారం వైకాపా పట్టణ కన్వీనర్ క్రషర్ మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయంలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులతో పాటు పార్టీలకు అతీతంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

అగళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


అగళి హాస్టల్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మాజీ ఉప ప్రధాని దివంగత జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అగళి మండలంలో ఘనంగా నిర్వహించారు. అగళి బాలుర వెనుకబడిన వసతి గృహంలో వార్డెన్ సికిందర్ బాషా విద్యార్థులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగ్జీవన్‌రామ్ ఉప ప్రధానిగా భారతదేశానికి సేవలు అందించారని అతని సేవలను కొనియాడారు. తహశీల్దారు కార్యాలయం వద్ద కూడా తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సీనియర్ సహాయకులు గుర్రన్న, విఆర్ఓలు సర్వేయర్ మారుతి, విఆర్ఏలు కార్యాలయం ముందు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

గోరంట్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, గోరంట్ల మండల పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ గొప్ప స్వాతంత్ర్య యోధుడు...

- రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ జయప్రకాష్

రామగిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సమాజం కోసం పాటుపడిన మహనీయుడు స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా శనివారం రామగిరి మండల కేంద్రములో తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ జయ ప్రకాష్, టిడిపి నాయకులు జగ్జీవన్‌రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమిటీలతో కాలయాపన సరికాదు

-ఏఓ రాంప్రసాద్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలి

-సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ బృందానికి వినతి

గుంతకల్లు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త


విచారణ కమిటీ బృందానికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి ఏఓగా పనిచేసిన రాంప్రసాద్‌పై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు రాజకీయ నాయకుల మెప్పు పొందడానికి అలసత్వం ప్రదర్శిస్తున్నారని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ అన్నారు. శనివారం ఆసుపత్రిలో విచారణ నిమిత్తం ఇక్కడికి వచ్చిన కమిటీ బృందానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మహిళా పారిశుద్ధ్య కార్మికులను లైంగికంగా వేధించి, అవినీతి అక్రమాలకు పాల్పడి, సిబ్బందిని అసభ్యకరంగా మాట్లాడుతూ వారిని వేధింపులకు గురిచేసిన రాంప్రసాద్‌పై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. బాధితులు బహిరంగంగా ఫిర్యాదులుచేసినా తూతూమంత్రంగా కమిటీలు వేస్తూ ఆయనను కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డిసిహెచ్ఎస్ సహకారంతో సెలవులు పొడిగించుకుంటూ రాంప్రసాద్ ప్రతి నెల దర్జాగా జీతాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మూడోసారి విచారణ అనంతరం ప్రజలు హర్షించేలా ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో రఘునాథ్‌రెడ్డి, జిలాన్, సత్తార్, ప్రగతిశీల మహిళా సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆశాబి, నాయకురాలు మాభూని, నాయకులు నారాయణ, రామదాసు, విశ్వనాథ్, తదితరులు వున్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టడమే బీజేపీ ప్రభుత్వ ప్రధాన అజెండా

## - అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుడిచిపెట్టి మోదీ రాజ్యాంగం అమలుకు కుట్ర
## - పదవుల్లోవున్న ముస్లీం నేతలు రాజీనామాచేసి వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలి
## - విలేఖరుల సమావేశంలో ధ్వజమెత్తిన వైఎస్సార్‌సీపీ ముస్లీం మైనార్టీ నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ముస్లీం మైనార్టీ నాయకులు

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మత విద్వేషాలను రెచ్చగొట్టడమే బీజేపీ ప్రభుత్వ ప్రధాన అజెండా అని వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడి చేయడమేనని వక్ఫ్ సవరణ చట్టం ముస్లీంల షరీయత్‌కు పూర్తీ విరుద్దమని వైఎస్సార్‌సీపీ ముస్లీం మైనార్టీ నాయకులు వాపోయారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆ పార్టీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.జిలాన్, నియోజకవర్గ అధ్యక్షులు జి.ఎం.ఎస్.మీరంబాషా, పట్టణ ఉపాధ్యక్షులు కె.మైనుద్దీన్, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, వార్డు సభ్యులు డి.శర్మస్, మాజీ ఎంపీటీసీ బి.ఆసీఫ్, పార్టీ వజ్రకరూరు మండల ఉపాధ్యక్షులు శింగనమల ఉస్మాన్, వజ్రకరూరు పట్టణ అధ్యక్షులు షేక్ హబీబ్ తదితరులు మాట్లాడారు. అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుడిచిపెట్టి దేశంలో ప్రధాని మోదీ తన రాజ్యాంగాన్ని అమలు చేసి ముస్లీంలను దేశం నుంచి తరమికొట్టాలని ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ముస్లీం రాజులు పరిపాలించే సమయంలో మసీదులు, దర్గాలు, ఈద్గాలు, ఖబరస్థాన్‌ల అభివృద్ధి కోసం భూములను దానంగా ఇచ్చారని ఇవి ప్రభుత్వ ఆస్తులు కావన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా నల్లచట్టాలను తీసుకొచ్చి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26లను అపహాస్యం చేస్తూ ముస్లీం ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేసి దాదాపు 9 లక్షల ఎకరాల భూములను తమ అధీనంలోకి తీసుకోవాలనే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశంలో రైల్వే, డిఫెన్స్ తరువాత వక్ఫ్ బోర్డుకు ఎక్కువ భూములు ఉన్నాయని బీజేపీ ప్రభుత్వం వాటిపై పెత్తనం చెలాయించి ముస్లీంలను ఆర్థికంగా దెబ్బతీయాలని చూస్తోందన్నారు.

వక్ఫ్ బోర్డు భూములు 400 నుంచి 500 సంవత్సరాల క్రితం దాన ధర్మాలుగా ఇచ్చినవన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వక్ఫ్ బోర్డు చట్టాన్ని రెండు సవరించినా ముస్లీంలకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదన్నారు. వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉండగా ఇదివరకటి తరహాలో కాకుండా ఏడుగురిని అన్యమతస్థులను తీసుకొని కేవలం నలుగురిని మాత్రమే ముస్లీంలను పెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులతో వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు తెలిపినా మార్పులేవి జరుగలేదని వైఎస్సార్‌సీపీ ఎంపీలు బిల్లును పూర్తిగా వ్యతిరేకించారన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా వివిధ పదవుల్లోవున్న ముస్లీంలు తమ పదవులకు రాజీనామాలు చేయాలన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని ఇదివరకటి తరహాలో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అయ్యార్ దాదు, ఇర్ఫాన్, బాబా ఫకృద్దీన్, మహమ్మద్, శర్మస్‌వలి, అల్లాబకాష్, మైను, జండా జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి.... తస్మాత్ జాగ్రత్త..!

## - కుటుంబాల మధ్య చిచ్చుపెట్టడంలో మీకు మీరే సాటి...! - తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై టీడీపీ నాయకుల ఆగ్రహం.



విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీనాయకులు

**ధర్మవరం, ఏప్రిల్ 5(ప్రభాతవార్త)**

తోపుదుర్తి...తస్మాత్ జాగ్రత్త కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్దిపొందడానికి ప్రయత్నిస్తే బీసీలంతా ఏకమై మిమ్మలను రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నామని టీడీపీ నాయకులు విరుచుకుపడ్డారు. శనివారం స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ నాయకులు తలారి చంద్రమోహన్బాబు, అంబటిసనత్కుమార్, రాళ్లపల్లిషరీఫ్, పఠానూబూఖాన్, డిష్ లచ్చి, షామీర్, టీడీపీ ఎస్సీసెల్ మండలఅధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు మాట్లాడారు...తోపుదుర్తిపై కుటుంబంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు తోపుదుర్తి ప్రకాశడ్డికి వయస్సు పెరిగిన బుద్ధి పెరగడంలేదన్నారు.ఇప్పటికి అధినాయకుడు లెవన్రెడ్డి(జగన్రెడ్డి) కుట్రలు, కుతంత్రాలు మోసాలకు ఆలవరచుకుని జిల్లాలో కూడా అదే రాజకీయాలు కులాల మధ్య వైషమ్యాలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. బీసీల్లారా వైసీపీ కులాల చిచ్చులో వారు పడకుండా మేలుకొనాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. రాజకీయాలతో సంబంధం లేక్నుడా వ్యక్తిగతంగా దాడులు చేసుకుని అందులో ఒకరు మరణిస్తే బీసీ కార్డును సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తోపుదుర్తి కుటుంబం కు ట్రలు పన్నుతుందన్నారు. పరిటాల, సానే, మద్దెల చెరువు కుటుంబాలు అనోన్యంగా ఉండగా అవి చూసి ఓర్వలేక తోపుదుర్తికుటుంబం వారి మధ్యచిచ్చుపెట్టడం వల్లనే వందలాది మందిప్రాణాలు పోగొట్టుకోవాల్సి వచ్చిందని వారు విమర్శించారు. హైదరాబాద్లో జరిగిన కారుబాంబు కేసులో 26 మంది చనిపోయారని అందులో తోపుదుర్తి కుటుంబానిదే ప్రధాన పాత్ర అని వారు విమర్శించారు. పరిటాల కుటు ంబాన్ని ఓడించడానికి మీరు చేస్తున్న శవరాజకీయాలను ఎవరు నమ్మరన్నారు. రాప్తాడు నియోజవర్గంఏర్పడినప్పుడు ఆ నియోజకవర్గంలో గెలిచి టీడీపీ జెండా ఎగురు వేసినఘనత కూడా పరిటాల సునీతమ్మదేనన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో చిన్న పాటి సంఘటన వల్ల దాడులుచేసుకోగా కురుబ లింగమయ్య మృతిచెందితే దానికి రాజకీయ రంగు పులిమి పరిటాల కుటుంబాన్ని కారకులుగా చూపించడం నీ నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. మీరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన పరిటాల సునీత, పరిటాలశ్రీరామ్ వెంటే ఉమ్మడిజిల్లా బీసీలందరూ ఉంటారని వారు పేర్కొన్నారు. ఇప్పుడైనా తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి బుద్ధితెచ్చుకుని పరిటాలకుటుంబాన్ని విమర్శించుకోవడం మానుకోవాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో బీసీలే శాశ్వతంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జగన్రెడ్డి కూడా రామగిరికి వచ్చేటప్పుడు తన కుటుంబంలో చెల్లెళ్ల ఇద్దరికి న్యాయం చేసి అడుగుపెట్టాలన్నారు. తన సొంత చిన్నాన్నను దారుణంగా హత్యచేస్తే వాటిని ఇప్పటికీ తేల్చలేక మరో చెల్లెలు షర్మిలమ్మకు ఇప్పటికీ వాటాలు పంచకుండా మనోవేధనకు గురిచేస్తున్నారన్నారు. తండ్రి చనిపోతే ఆ శవముందే సంతకాల సేకరణ చేపట్టిన జగన్ అది మీఅధినాయకుడు కావడం సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. తండ్రి చనిపోయిన బాధకంటే ముఖ్యమంత్రికావాలనే వ్యామోహం ఉన్న జగన్ ఎప్పటికి శాశ్వత రాజకీయనాయకుడు కాలేరని వారు పేర్కొన్నారు.

## వైభవంగా మొదలైన శ్రీరామనవమి పర్వదిన వేడుకలు

### -సీతారాముల కళ్యాణానికి మేళతాళాలతో వస్తువుల సేకరణ

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



సీతారాముల కళ్యాణానికి వస్తువులను మేళతాళాలతో తీసుకొస్తున్న దృశ్యం

వజ్రకరూరు మండల కేంద్రంలోని సీతారామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదిన వేడుకలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ అష్టమి శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం భక్తులు ఆదివారం నవమిరోజు జరిగే సీతారాముల కళ్యాణానికి అవసరమైన వస్తువులను అనాధిగా వస్తున్న సాంప్రదాయం మేరకు మేళతాళాలతో వెళ్లి సేకరించి ఆలయానికి చేర్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవం జరుగనుండగా మధ్యాన్నం అన్నదానం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం జరుగనుంది. కాగా మండలంలోని పందికుంట, రాగులపాడు, ధర్మపురి గ్రామాల్లో సీతారామస్వామి రథోత్సవాలు జరుగనున్నాయి. ఆయా ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



ప్రత్యేకాలంకరణలో సీతారామలక్ష్మణ విగ్రహాలు

## ఉరవకొండలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

### -ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



ఉరవకొండలో స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం ఉరవకొండ పట్టణంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక క్లాక్ టవర్ కూడళిలోగల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అక్కడే భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన రాజకీయవేత్త అయిన బాబు జగ్జీవన్‌రామ్ భారత పార్లమెంటులో 40 సంవత్సరాలపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా సమర్థవంతంగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించి 1937లో బీహార్‌లో శాసనసభకు ఎన్నికయ్యాడన్నారు. ఆ తరువాత కార్మిక ఉద్యోమాన్ని నిర్వహించారని ఆయన జీవిత విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజు, ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, వార్డు సభ్యులు ఎం.రామాంజినేయులు, నాయకులు ఎం.కె.మల్లికార్జున, ఎం.పెద్దన్న, మీనుగ గంగాధర్, ఎం.వర ప్రసాద్, మల్లప్ప, రామన్న శంకరయ్య, ఎల్లప్ప, బసవరాజు, నాగేంద్ర, చకారి రాజు, మీనుగ విజయ్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

### -వజ్రకరూరులో జరిగిన జయంతి వేడుకల్లో ప్రజా సంఘాలు

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటంవద్ద నివాళలర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై శ్రమించిన దివంగత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు బాబు జగ్జీవన్‌రామ్‌కు భారత రత్న ఇవ్వాలని వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. వజ్రకరూరు మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం కూడలిలో నిర్వహించి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. 1908లో జన్మించిన బాబు జగ్జీవన్‌రామ్ ఓటమి ఎరుగని రాజకీయ నాయకుడిగా దాదాపు 50 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించారని ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, సీపీఎం మండల కార్యదర్శి జి.విరుపాక్షి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత బెంజిమన్, హెల్త్ సూపర్‌వైజర్ నాగశంకర్, విశ్రాంత ఎంపీహెచ్‌ఈవో పట్టా ఖాజాపీరా, జేవీవీ ప్రధాన కార్యదర్శి ఎం.పి.మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు నలబోతుల రాజు, శాంతవర్ధన్, ప్యాపిలి కృష్ణ, భీమా, గంజికుంట రామాంజినేయులు, చాబాల సుధాకర్, గూళపాలెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా చాబాల గ్రామంలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో జరిగిన జయంతి కార్యక్రమానికి సర్పంచ్ మల్లెల జగదీష్ ముఖ్య అతిధిగా హాజరై బాబు జగ్జీవన్‌రామ్ చి ప్రతటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో ధనుంజయ, సిబ్బంది దశరథ తదితరులు పాల్గొన్నారు.



చాబాల హాస్టల్‌లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న సర్పంచ్, హెచ్‌డబ్ల్యూవో

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి


**బత్తలపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిన్న వయసులోనే బాబు జగజీవన్ రామ్ ఉప ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి క్రిష్టప్ప, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి,సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ పథకం సిబ్బంది,టిడిపి నాయకులు జక్కంపూడి నాగభూషణ, ఓబులేసు తదితరులున్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

### -పూలమాలవేసి ఘన నివాళి, కేక్ కటింగ్

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు

ఉరవకొండ పట్టణంలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. క్లాక్‌టవర్ కూడళిలోగల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. వక్తలు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పరితపించిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సాకే భాస్కర్, ఎం.భాస్కర్‌బాబు, మీనుగ గోపాల్, మీనుగ మధుప్రసాద్, సాకే రమేష్, సోమశేఖర్, గుడిసి రాజేష్, పురుషోత్తం, రాజశేఖర్, పృధ్విరాజ్, డేవిడ్, రామాంజినేయులు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల మారెమ్మ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

**గుడిబండ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఈనెల 7 వ తేదీ నుండి జరిగే తుమ్మల మారెమ్మ ఉత్సవాల ఏర్పాట్లను ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దేవీ ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించేందుకు ఉత్సవాలు జరిగే ప్రాంతాలను తన సిబ్బందితో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ఎంపిటిసి వనజాశిధర్, ఏఎస్ఐ రమణ, కానిస్టేబుల్స్ మహమ్మద్ రఫి, హరినాథ్,తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిటాల కుటుంబాన్ని విమర్శించే అర్హత తోపుదుర్తికి లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల టిడిపి నేతలు

**బత్తలపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

జిల్లాతో పాటు రాష్ట్రంలోనే ప్రజాభిమానం కలిగిన పరిటాల కుటుంబాన్ని విమర్శించే అర్హత తోపుదుర్తి కుటుంబానికి లేదని మండల టిడిపి నేతలు విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలు చిట్రా నాగభూషణ,తరిగోపుల చౌదరి,ఉమ్మాల చంద్రశేఖర్, కమతం మోహన్,అప్పరాచెరువు సూరి,బీదాల నారాయణస్వామి, సాకే రామకృష్ణ,కప్పల అక్కులప్ప తదితరులు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ,ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పైన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు విచారకరమన్నారు. పరిటాల కుటుంబాన్ని ఉమ్మడి జిల్లాలోనే కాక రాష్ట్రం నలుమూలల ప్రజల హృదయాలలో నిలిచిన కుటుంబమన్నారు. పెత్తందారులకు ఎదురొడ్డి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ అరాచకాలు అత్యాచారాలను అరికట్టడానికి పోరాట స్పూర్తితో రాజకీయాలలోకి వచ్చిన పరిటాల రవీంద్ర కుటుంబంపై దుర్భాషలు, అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం మీకు వైసీపీ పార్టీకి దిగజారుడుకు నిదర్శనమన్నారు.2019లో గెలుపొందిన మీరు పరిటాల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్లనే ప్రజలు ఘోరంగా ఓడించారన్నారు.పరిటాల శ్రీరామ్ ను టిడిపి అధిష్టానం మేరకు ధర్మవరం నియోజకవర్గ ప్రజాభిష్టం మేరకు ధర్మవరం నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించారని గుర్తు చేశారు.ఇప్పటికైనా తోపుదుర్తి వర్గీయులు పరిటాల కుటుంబాన్ని విమర్శించడం విడనాడకపోతే భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజలు రాజకీయ సమాధి కడతారని వారు హెచ్చరించారు.

## అనంతపురం జిల్లా పీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడుగా హనుమంతరాయప్ప

**మడకశిర ఏప్రిల్ 05 ప్రభాతవార్త:**



హనుమంతరాయప్పను సన్మానిస్తున్న తోటి ఉద్యోగస్తులు

శనివారం ఆంధ్ర ప్రదేశ్ పి. ఆర్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు అనంత పురం రూరల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు రాష్ట్ర అధ్యక్షులు గుండల రత్నకుమార్ మరియు రాష్ట్ర కార్యదర్శి యన్.రాజేష్ ప్రభుకుమార్ గార్ల ఆధ్వర్యంలో అనంత పురము జిల్లా ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల యందు మడకశిర మండల పరిషత్ కార్యాలయం నందు ఆఫీస్ సబార్డినేట్గా పనిచేస్తున్న యస్.హనుమంతరాయప్ప అనంతపురము జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం నందు పి.ఆర్.ఉద్యోగులు బి.సిబ్గత్‌ఉల్ల మరియు మడకశిర పిఆర్.నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొని హనుమంతరాయప్పను సన్మానించారు..ఈ సందర్భంగా హనుమంతరాయప్ప మాట్లాడుతూ పి.ఆర్ నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

## చోళసముద్రం టోల్‌గేట్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీ

### -ఒకరు మృతి - మరొకరి పరిస్థితి విషమం

**లేపాక్షి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



భాగ్యరాజ్ (ఫైల్‌ఫోటో)



మృతి చెందిన భాగ్యరాజ్

మండలంలోని చోళసముద్రం టోల్‌గేట్ సమీపంలో శనివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో భాగ్యరాజ్ (26) అనే వ్యక్తి మృతి చెందగా నాగరాజు అనే వ్యక్తి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. వివరాలు ఇలా వున్నాయి. శ్రీరంగరాజులపల్లికి చెందిన భాగ్యరాజ్, అనిల్‌కుమార్, నరసింహామూర్తిలు లేపాక్షి వైపు నుండి హిందూపురం వైపు ద్విచక్ర వాహనంలో వెళుతున్నారు. అదే సమయంలో హిందూపురం వైపు నుండి గలిబిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తూ టోల్‌గేట్ సమీపంలో పరస్పరం ద్విచక్రవాహనాలు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన భాగ్యరాజ్‌ను అంబులెన్స్‌లో తీసుకెళుతుండగా మృతి చెందాడు. నాగరాజు పరిస్థితి విషమంగా వుంది. అనిల్‌కుమార్, నరసింహమూర్తిలకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం నేర్పుతారు

### - బిజెపి తాలూకా అధ్యక్షులు కాంద్ర అశోక్

**పావగడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



వినతి పత్రాన్ని అందజేస్తున్న బిజెపి నాయకులు

పావగడలో బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కాంగ్రెస్ ప్రభుత్వం కర్నాటక రాష్ట్రంలో నిత్యావసర సరుకులతో పాటు డీజిల్, పాలు, విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు తదితర వాటిపై పెంచిన ధరలను నిరసిస్తూ శనివారం పావగడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పిడబ్ల్యుడి గెస్ట్ హౌస్ నుంచి ప్రారంభమై తహశీల్దార్ కార్యాలయం వరకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ తాలూకా అధ్యక్షులు కాంద్ర అశోక్ మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఐదు గ్యారంటీలను సరిగా అమలు చేయలేకపోతోందని నిత్యావసర వస్తువుల ధరలను పెంచడంతో పేద ప్రజల బ్రతుకు భారమైందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఒకే ధర్మానికి మద్దతునిస్తూ ధర్మాదారిత రిజర్వేషన్లు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అన్యాయం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. జిల్లా బిజెపి నాయకులు రవి మాట్లాడుతూ.. పాల ధరలను పెంచినా అది రైతులకు అందుతున్నాదా అని ప్రశ్నించారు. ఐదు గ్యారంటీలలో ప్రజలకు మేలు జరిగింది ఏమీ లేదని వాటిని అమలు చేయలేక అన్నింటిపైన ధరలు పెంచి వీటితో పేద ప్రజల బ్రతుకు భారంగా మారిందని విమర్శించారు. శాశ్వతమైన పనులు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. పావగడ మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ దృష్టిలో అభివృద్ధి అంటే ఆరు నెలలకోసారి నాలుగు నెలలకోసారి మున్సిపాలిటీ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను మార్చడమే అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం నేర్పుతారన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు డాక్టర్ జి వెంకట్రామయ్య, మురళి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధేశ్వర స్వామి సేవలో హిందూపురం వెహికల్ ఇన్స్పెక్టర్


**అమరాపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



ప్రత్యేక పూజలు వెహికల్ ఇన్స్పెక్టర్ దృశ్యం

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి దేవాలయం నందు హిందూపురం వెహికల్ ఇన్స్పెక్టర్ జయశ్రీ యాదవ్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి యొక్క విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ కుటుంబ సభ్యులకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్టియుసి ఉపాధ్యక్షులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప మరియు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ లు వారికి శాలువాతో పాటు పూలమాలలతో సన్మానం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. మానవాకృతిలో ఉన్న సిద్దేశ్వరుని దర్శనం ఎంతో భాగ్యమని వారు పేర్కొన్నారు.

## రాంప్రసాద్‌పై మూడోసారి ముగిసిన విచారణ



విచారణ చేస్తున్న డాక్టర్ మజీదాబీ

**గుంతకల్లు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో వివాదాస్పద ఏఒ (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్)గా పనిచేసిన రాంప్రసాద్‌పై శనివారం మూడోసారి విచారణ పూర్తయింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుంటూరు ఇన్‌చార్జ్ డిసిహెచ్‌గా పనిచేస్తున్న డాక్టర్ మజీదాబీ బృందం ఆసుపత్రిలో ప్రస్తుత అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి సమక్షంలో విచారణ చేపట్టింది. మహిళా పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరితో లిఖితపూర్వక ఫిర్యాదులను స్వీకరించారు. అలాగే రాంప్రసాద్ ఇక్కడ పనిచేస్తున్న సమయంలో జరిగిన సంఘటనలను కొంతమంది విచారణ కమిటీకి నేరుగా ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం వారం రోజుల్లోపు రాంప్రసాద్‌పై ఖచ్చితంగా చర్యలు వుంటాయని విచారణ అధికారి డాక్టర్ మజీదాబీ మీడియాకు తెలిపారు. ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు ఊహించలేదని ఆమె పేర్కొన్నారు. ఇదిలా వుండగా తనకు ప్రాణహాని వుందని విచారణకు ఏఒ రాంప్రసాద్ దుమ్మా కొట్టడం గమనార్హం.

